క్లుప్తంగా

వృద్ధులకు చేతి కర్రల పంపిణీ

భువనగిరి : పట్టణంలోని దళిత వాడలోని వృద్ధులు శుక్రవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో చేతి కర్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లావణ్య కార్యదర్శి జ్యోతి, సుమిత్ర, కల్పన, సభ్యులు వెంకటమ్మ, విశ్వేశ్వరరావు, కాచరాజు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, బత్తుల శ్రీహరి, కొంతం భాస్కర్‌రెడ్డి, చీరిక అంజిరెడ్డి, భార్గవ్, నారాయణ, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పంతంగి సర్పంచ్‌కు సన్మానం

చౌటుప్పల్ : రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్న పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యంను శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రాములు ఆధ్వర్యంలో సన్మానించారు. అదే విధంగా ఎంపీటీసీ బోయ ఇందిర, బోయ లింగస్వామి, వార్డు సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చినుకని మల్లేషం, చీరిక సంజీవరెడ్డి, బోయ అంబేద్కర్, జంగయ్య, కె.లింగస్వామి, లింగస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డికి..

మోత్కూరు : మోత్కూరు ఎస్‌ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ, మండల అధ్యక్షులు సోమయ్య, వెంకన్న, శ్రీనివాస్, సోమ వెంకటేశ్వర్లు, విశ్వనాథం, ప్రసాద్, గౌరు శ్రీని వాస్, నకినాల వెంకటయ్య, సోమనర్సయ్య, వెంకన్న, వెంకటయ్య, లింగయ్య, ప్రవీణ్‌కుమార్, అశోక్, కమలాకర్, సోమ సందీప్, రాపాక శంకర్, రాజ్‌కోటి, సందీప్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి..

తుర్కపల్లి: మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బందిని గ్రామపంచాయతీ సిబ్బంది సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ పడాలవనితశ్రీనివాస్, వార్డు సభ్యులు కోట విజయ్, కరుణాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాజ్‌గౌడ్, పవన్ రాజు, మహిపాల్, న ర్సింహ పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి: బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం మండల కేంద్రంలోని జయం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుక



రంజాన్ కానుక అందజేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

బీబీనగర్: మండల కేంద్రంలోని ముస్లింలకు ప్రభుత్వ పరంగా శుక్రవారం రంజాన్ కానుకను అందజేశారు. లాగే బాంబినో వర్మిసెల్లీ ఆధ్వర్యంలో షేమియా ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్, ఉప సర్పంచ్ దస్తగిరి, మైనార్టీ నాయకులు అస్గర్‌అలీ, మోయిన్, మస్తాన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని అరూర్ మధిర గ్రామం అప్పారెడ్డిపల్లికు చెందిన దేశపాండే లింగయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బీజేపీ నాయకుడు నాయకుడు సీఎన్ రెడ్డి శుక్రవారం లింగయ్యను పరామర్శించారు. అనంతరం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వెలిమినేటి వెంకటేష్, చందర్, భిక్షపతి, ప్రమోద్, శ్రీ శైలం, మత్స్యగిరి, కృష్ణ, రామాచారి పాల్గొన్నారు.

రాజాపేట : మండల ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు కుందారం స్వామి తండ్రి ఇటీవల మృతి చెందాడు. కాగా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి కుటుంబానికి రూ. 10వేల నగదు, 50కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పెంట రామకృష్ణ, అధ్యక్షుడు బిర్రు శ్రీనివాస్, పాండు, సిద్దు, సురేష్, నరేష్, రవి, శ్రీనివాస్, నవీన్, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

వలిగొండ : కొంతమంది కావాలనే తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని సర్పంచ్ బొల్ల లలితాశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను అవకతవకలకు పాల్పడినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కందారపు యశోద,పల్లెర్ల భాగ్యమ్మ, సుధాకర్, ఎమ్మె స్వాతి, రాపోలు వరలక్ష్మి, సురేందర్, కంకల కిష్టయ్య, రాపోలు శ్రీను, సాయి పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి

జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డిలు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. చౌటుప్పల్‌లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి , రామన్నపేటలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు.

– సాక్షి నెట్ వర్క్



భువనగిరి: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అనిల్‌కుమార్ రెడ్డి



చౌటుప్పల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



భువనగిరి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గూడూరు నారాయణరెడ్డి



భూదాన్‌పోచంపల్లి: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



యాదగిరిగుట్ట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అడ్డగూడూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రాజాపేట : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



వలిగొండ : టేకులసోమారంలో..



గుండాల : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



ఆత్మకూరు(ఎం)లో..



సంస్థాన్‌నారాయణపురంలో..



చౌటుప్పల్ : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి



మోత్కూరు : బహుజన ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ..



బొమ్మలరామారం : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోటకొండూర్: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరి : విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో..



చౌటుప్పల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



బీబీనగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



భువనగిరి : ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ పార్టీల నాయకులు



భువనగిరి : జిల్లా గ్రంథాలయంలో..



బీబీనగర్ : కొండమడుగులో..



రామన్నపేట : వెల్లంకిలో..



ఆలేరురూరల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరి : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 8, 13 వార్డుల కాంగ్రెస్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 13వ వార్డు అధ్యక్షుడిగా గుండు ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడిగా తండ నర్సింహ, ప్రధానకార్యదర్శిగా కొంకి భాను, సహాయ కార్యదర్శిగా సద్దిపల్లి నర్సింహారెడ్డి, కోశాధికారిగా వనం శేఖర్, గౌరవ అధ్యక్షుడిగా మంత్రి రాములు, బొడిగె లింగంగౌడ్, భోగ స్వామి, భోగ విజయ్‌కుమార్, యూత్ అధ్యక్షుడిగా ఆకుల సుధీర్ ఎన్నికయ్యారు. అలాగే 8వ వార్డు అధ్యక్షుడిగా రామసాని బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రఘునాథరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా గూడురు విజయరెడ్డి, రాగల శ్రీను, సహాయ కార్యదర్శిగా బొక్క మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా బద్దం భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా బద్దం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా బుగ్గ నవీన్, సహాయకార్యదర్శిగా కన్నె మల్లేశ్, కోశాధికారిగా గూడురు దిలీప్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోర్‌కమిటీ కన్వీనర్ భారత లవకుమార్, పాక మల్లేశ్, మర్రి నర్సింహారెడ్డి, రాఘవరెడ్డి, బందారు ప్రకాశ్‌రెడ్డి, కౌన్సిలర్లు భోగ భానుమతి విష్ణు, మోటె రజిత రాజు, భారత వాసుదేవ్, తడక గౌరీ శంకర్, పాండు, కుమార్, అనిల్, సుభాష్ పాల్గొన్నారు.

సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 17 నుంచి విద్యుత్ ఉద్యోగుల చేపట్టనున్న సమ్మె వాల్ పోస్టర్‌ను శుక్రవారం మోత్కూరు సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో ఏడీఈ బాలునాయక్, జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పీఆర్‌సీ ఇవ్వడంలో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పెద్ద ఎత్తున ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు గొడిశాల వెంకన్న, నర్సయ్య, కె.అంజయ్య, బి.దుర్గయ్య, మధు, పి.శేఖర్, కాటం శ్రీను, బిరుదు శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, రవి, జాన్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

‘పీఏసీఎస్ చైర్మన్‌కే మా మద్దతు’

గుండాల : గుండాల పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షానికే మా మద్దతు ఉంటుందని పీఏసీఎస్ డైరెక్టర్లు కోలుకొండ సువర్ణ, పాలడుగు చిన్న అయిలయ్య, పొన్నగాని అంజయ్య, అంగడి బక్కయ్యలు తెలిపారు. శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికార పార్టీ డైరెక్టర్లు చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెడతామంటూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఇది పూర్తిగా తప్పన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన డైరెక్టర్లు మాకు మద్దతు తెలుపుతారంటూ చేస్తున్న ప్రచారంలో అర్థం లేదన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించి కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు కొంతమంది పార్టీ మారారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, కుతంత్రాలు చేసినా చైర్మన్ పదవిని తొలగించలేరన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ జెడ్పీటీసీ కోలుకొండ యాదగిరి, సర్పంచ్ రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

16న ప్రవేశ పరీక్ష

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఈ నెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి విద్యార్థులకు ఉదయం 7గంటల నుంచి 12 గంటల వరకు, ఏడో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

మోత్కూరు : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మాతృదేవోభవ–పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తదానం చేస్తే ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కురుమేటి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, కె.ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్య, బాబురావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని మాజీ ఎమ్మెల్యే, జెడ్పీటీసీ కుడుదుల నగేష్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో



మోత్కూరు : రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనర్సింహా రెడ్డి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ హాస్పటల్ సర్జన్ డా.భరత్‌కుమార్, మన్నె కుల అధ్యక్షుడు మద్దెల యాదగిరి, కార్యదర్శి యాదగిరి, మల్లికార్జున్, వంకటేష్, ఎల్లేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం



ఆలేరురూరల్ : మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో చేపట్టిన ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో జరుగుతున్న అన్యాయాలను, దేశ సమైక్యత, సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరిస్తామన్నారు. అనంతరం బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, జిల్లా సీనియర్ నాయకులు ఆయిలి సత్తయ్య, పేరపు రాములు, శ్రీనివాస్‌రాజు, కనకయ్య, చొడబోయిన కనకయ్య, జానమ్మచ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

భువనగిరి : రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో బీజేపీకో హటావో దేశ్‌కి బచావో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయిగూడెం, జమ్మాపురం, కూనూరు, చీమలకొండూరు, ముస్త్యాలపల్లి,వీరవెల్లి, బండసోమారం, చందుపట్ల, కేసారం, బాలంపల్లి, రామచంద్రాపురం,రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ముదిగొండ రాములు, సోమన సబిత, నాయకులు అభిలాష్, పుట్ట రమేష్, చింతల మల్లేష్, రాఘవులు, రాములు, భిక్షపతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, అన్నెపు వెంకట్, చాపల అంజయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి మల్లేష్, యాదగిరి, సోమనర్సయ్య, పెండెం వెంకటేశ్వర్లు లక్ష్మీనర్సయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

పల్లె పహాడ్‌లో వైద్యశిబిరం

తుర్కపల్లి : మండలంలోని పల్లె పహాడ్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి, డాక్టర్ రాహుల్‌కుమార్, ఏఎన్‌ఎం కరీంబీ, పద్మావతి, మంజుల, భాగ్యశ్రీ, స్వరూప, విజయ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

యాదగిరిగుట్ట: హైదరాబాద్‌లోని సచివాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శుక్రవారం ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డితో పాటు మండలానికి చెందిన బీఆర్‌ఎస్, దళిత సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య వారధి పాపట్ల నరహరి, రేపాక స్వామి, కొన్నె వెంకటేష్, వీరస్వామి, శివయ్య, ఆంజనేయులు, క్రాంతి, పోషయ్య, గిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: హైదరాబాద్‌లో 125అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శుక్రవారం స్థానిక నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ కిషన్, భూమండ్ల శ్రీనివాస్, ఎగ్గిడి కృష్ణ, బొట్ల నర్సింహ, సిద్దులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. యాదగిరితో పాటు నాయకులు మేడి శ్రీను, సుంచు శ్రీనువాస్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దాసరి ప్రవీణ్ కుటుంబానికి శుక్రవారం కేవీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్, మాజీ సర్పంచ్ ఎం.దయాకరాచారి, ట్రస్ట్ చైర్మన్ కొండమడుగు శ్రావణ్, కృష్ణ, ముత్యాలు, లింగస్వామి, అస్లాం, రాజు ప తదితరులు ఉన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం



రామన్నపేట : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ఆత్మకూరు(ఎం) : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తడిసిన మల్లారెడ్డి

రామన్నపేట : చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. దివంగత జెడ్పీ చైర్ పర్సన్ వేమవరపు ప్రసన్నరత్నాకర్ జ్ఞాపకార్థం రామన్నపేట సుభాష్ సెంటర్‌లో ఎంపీటీసీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కార్యదర్శి ఉదయ్‌రెడ్డి, మల్లేశం, నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, నర్సింహ, మాధవరెడ్డి, సాయి, సత్యప్రకాష్, పురుషోత్తంరెడ్డి, ఇనాయతుల్లాబేగ్, విక్రం, అల్లయ్య, యాదయ్య, సంతోష్ పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో..

రామన్నపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కొంపల్లి ఈశ్వరయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సుదేష్–సుమలతలు చలివేంద్రంలో రోజూ మంచినీటిని ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చారు. కార్యక్రమంలో గుట్టడిపో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్,అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, కృష్ణారెడ్డి, ప్రవీన్, సత్యం, బొడ్డు రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో పొనగాని రవీందర్ గౌడ్ జ్ఞాపకార్థం బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అబ్బయ్య, కాశీనాథ్, మద్దెల బాలనర్సయ్య, నరేష్, మత్స్యగిరి, లోడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ



చౌటుప్పల్ : విగ్రహాలను ఆవిష్కరిస్తున్న నాయకులు, గ్రామస్తులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలను శుక్రవారం స్థానిక నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ, మాజీ సర్పంచ్ ఊదరి సుశీల, మాజీ ఎంపీటీసీ గ్యార కిష్టయ్య, మాజీ వార్డు మెంబర్లు కొమ్ము యాదయ్య, ఊదరి యాదయ్యలు అంబేడ్కర్ విగ్రహాన్ని ఊదరి యాదయ్య, నర్సింహ, నాగిళ్ల కార్తీక్, కట్ట గోవర్ధన్, కౌన్సిలర్ అంతటి విజయలక్ష్మి, బాలరాజు, మాజీ సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, నర్సమ్మ, వెంకన్న, వెంకటేష్, బాబురావు, పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్‌శర్మ, రాంచంద్రరెడ్డి, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, పడాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ సిద్దారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేశ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి ఉన్నారు.



తుర్కపల్లి: దత్తాయపల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు